ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone: 74343

THE ASSOCIATED COTTON TAPE INDUSTRIES MARKETING COMPANY, PALAKOLE

మా ఖాతాదారులందరికీ ముఖ్య ప్రకటన

మేము నష్టయిచేయు నవ్వారు రకములు అన్నియు నేటివరకు తల పాతరరలకు. ది. 15-4-1972 వరకు మాకు అడ్వాన్సు రూపాయలతో చేరగల ఆర్డర్లకు మాత్రమే నవ్వారు నష్టయిచేయగలము.

ది. 15-4-72 తర్వాత మాకు చేరగల నవ్వారు ఆర్డర్లకు ధరల మార్పును ది. 15-4-72 తర్వాత తెలపగలము. యిందుమూలముగా తెలపదగినది. ది అసోసియేటెడ్ కాటన్ టేప్ ఇండస్ట్రీస్ మార్కెటింగ్ కంపెనీ. పాలకొల్లు (ఎ.పి)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123274

JANCHE COOKERS



మహిళలకు ఆదర్శమైనవి మన్నికకు నమ్మకమైనవి

జాన్సీ కుకర్సు

(కోసిన భాగములు)

TRADE PROMOTING Corporation

లబ్బీపేట, విజయవాడ-10. ఫోన్ 73958.

సంపుటి 12 :: సంచిక 268 | విజయవాడ, ఏప్రిల్ 1, 1972 శనివారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

ఆంధ్రప్రదేశ్ లో రెండవ పంటకు తుంగభద్ర అదనపు నీటి సమస్య

మైసూరును ఒప్పించడానికి ప్రధాని సహాయాన్ని కోరే నిమిత్తం ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

మానవతా దృష్టితో నిర్ణయం పునఃపరిశీలనకు మైసూరుకు మంత్రి శ్రీ నరసారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, మార్చి 31—

ఆంధ్రప్రదేశ్‌లో రెండవపంటకు 3,500 క్యూసెక్కుల తుంగభద్ర నీటిని విడుదల చేయాలన్న అభ్యర్థనను తోసివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలన జరపవలసిందిగా మైసూరు ప్రభుత్వాన్ని నేడు కోరినట్లు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రకటించారు.

మైసూరు ప్రభుత్వం తుంగభద్ర నీటిని ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా విడుదలచేయవలసిన అవసరాన్ని గురించి ఒప్పించడానికి ప్రధాని పలుకుబడిని ఉపయోగించవలసిందిగా కోరే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఢిల్లీ వెళ్ళారు.

ప్రతిపక్షాలకు మాత్రమేకాక కాంగ్రెసుకు కూడా చెందిన పలువురు సభ్యులు చేసిన విజ్ఞప్తినుపరించి మంత్రి నేడు అసెంబ్లీలో ఒక ప్రకటన చేస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు.

మైసూరు ప్రభుత్వం నిర్ణయం "దురదృష్టకరమ" ని శ్రీ నరసారెడ్డి అభివర్ణించారు.

ఆహారోత్పత్తి దృష్ట్యానేకాక కనీసం మానవతా కారణాల దృష్ట్యా మైసూరు ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రస్తుతం ఢిల్లీలో వున్న ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్రప్రదేశ్‌కు తుంగభద్ర ప్రాజెక్టు నుంచి కావలసిన నీటిని సంపాదించడంలో కేంద్రం సహాయాన్ని అర్థించగలరని మంత్రి శ్రీ నరసారెడ్డి చెప్పారు.

మైసూరు ప్రభుత్వం నిర్ణయాన్ని విస్తృత అర్థాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేశారని, ఆ విషయం తెలియగానే తాను, రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ ఇంజనీరు ముఖ్యమంత్రితో సంప్రతింపులు జరిపామని, ఈ విషయంలో ఏర్పడిన నూతన పరిణామాల గురించి తాము ముఖ్యమంత్రికి తెలియజేశామని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం ఢిల్లీ వెళ్ళారని, ఆయన ప్రధాని ఇందిరతో, ఇతర కేంద్ర నాయకులతో చర్చిస్తారని, ఈ విషయంలో కేంద్రం సహాయాన్ని కోరగలరని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

నాగార్జునసాగర్‌కు పంపునెట్ల సప్లయి

కాగా, శ్రీశైలం ప్రాజెక్టునుంచి నాగార్జునసాగర్‌కు వెంటనే పంపునెట్లను సప్లయి చేయవలసిందిగా తాను పుత్రదుపు చేసినట్లు మంత్రి చెప్పారు.

రిజర్వాయర్ నుంచి ఎడమ కాల్వకు నీటిని తోడడానికి ఈ పంపునెట్లు ఉపయోగపడగలవని ఆయన తెలిపారు.

రిజర్వాయర్ నీటిమట్టం మామూలుకంటె చాల తక్కువగా వున్నదని, అందుచేత కాల్వలకి మనూరు 400 క్యూసెక్కుల నీటిని మాత్రమే తోడడం సాధ్యపడగలదని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వేసవికాలం వచ్చు పరిస్థితి అంత అధ్వాన్నం కాకపోయినా, పరిస్థితి ఇదివరకే దెబ్బతిన్నట్లు, ప్రస్తుత పరిస్థితిలో కనీసం పదిహేను రోజులపాటు తుంగభద్ర ప్రాజెక్టు నుంచి నీటిని సరఫరా చేసికొనడం తప్ప గత్యంతరం లేదని మంత్రి చెప్పారు.

మైసూరు ప్రభుత్వం నిర్ణయంవల్ల అసెంబ్లీలో వలువురు సభ్యులు తమ ఆందోళన వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్ నీటిమట్టం ప్రస్తుతం 500 అడుగులవరకు వున్నదని, ప్రతిరోజు 0.3 పరపుదుడుగున నీరు తగ్గిపోతున్నట్లు మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అభ్యర్థనకు మైసూరు తిరస్కృతి

తుంగభద్ర నీరు తమదే కావాలని శ్రీ ఉర్స్ ప్రకటన

బెంగుళూరు, మార్చి 31— తుంగభద్ర రిజర్వాయర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రెండు రోజులకు కావలసిన అదనపు నీటిని దాన్యపంటకు సరఫరా చేయడానికి మైసూరు ప్రభుత్వం నిన్న తన అశక్తతను ప్రకటించింది.

ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "అకస్మాత్తుగా చేసిన అభ్యర్థన గురించి నిన్న మైసూరు కాంగ్రెసు మంత్రివర్గం తర్చించింది.

ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్ ఉర్స్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆనకట్ట వద్ద ప్రస్తుతం నిల్వవున్న నీరు సుమారు 20,850 హెక్టార్లలో వేసిన వేసవి పంటకు మాత్రమే సరిపోతుందని. మే నెల ఆఖరు వరకు ఈ పంటకు నీటి సరఫరా చేయగలమని ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వవలసి వుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను అంగీకరించిన పక్షంలో అరిఫ్ పంట సాగుండి రెండు, మూడు మాసాల వరకు మెక్కజొన్న పోవలసి రాగలదని తెలియజేశారు.

పొరుగు రాష్ట్రానికి తోడ్పడాలనే తాము కోరుతున్నామని. అయితే, ఆనకట్ట వద్ద నీటి మట్టం చాల తక్కువగా వున్నందువల్ల అది సాధ్యపడలేదని శ్రీ ఉర్స్ వివరించారు.

కృష్ణాడెల్టా ప్రాంతంలో దాన్య పంటకు కాపాడడానికి అయిదు టి. ఎం. సి. అడుగుల నీటిని సప్లయి చేయవలసిందిగా మైసూరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

ఈ సూచనను అంగీకరించడంలో తమ అశక్తతను తెలియజేస్తూ, దాదాపు 50 వేల ఎకరాలలో వేసిన రెండవ పైరుకు తాము నీటిని సప్లయి చేయవలసి వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ తెలియచేశారు.

ఈ సంవత్సరం వర్షాభావంవల్ల తమ రాష్ట్రంలో కూడా నీటి సప్లయి పరిస్థితి ఏ మాత్రం మెరుగుగా లేదని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీలో ప్రపంచ పుస్తక ప్రదర్శనం ప్రారంభించిన తర్వాత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వివిధ దేశాల పుస్తకాలను చూస్తున్న దృశ్యం

"ఈజిప్టు నుంచి ఇండియాకు రష్యా విమానాలను తరలించలేదు"

"న్యూయార్క్ టైమ్స్"లో వచ్చిన వార్తకు ఎట్టి ఆధారాలు లేవని ఢిల్లీ వర్గాల ఖండన

తమ చర్యలను కప్పిపుచ్చుకొనడానికి వాషింగ్టన్ అధికారులు చేస్తున్న యత్నమని నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 30—

ఇండో-పాక్ యుద్ధకాలంలో ఈజిప్టు నుంచి సోవియెట్ యూనియన్ ఇండియాకు 15 మిగ్-21 విమానాలను, టి యు-16 బాంబర్లను తరలించినట్లు న్యూయార్క్ టైమ్స్‌లో ప్రచురించిన వార్త "పూర్తి అబద్ధం" అని ఇక్కడ అధికార వర్గాలవారు వర్ణించారు.

ఇది తమకు వచ్చిన యూరోపియన్ రాజ్యాల దౌత్యవర్గాలద్వారా మాత్రమే కాక, తమకు కాముగా తెలిసినట్లు అమెరికా అధికారులు చెప్పినట్లు "టైమ్స్" పత్రిక ప్రచురించింది.

అమెరికా విదేశాంగ శాఖ, వైట్‌హౌస్ ఉద్యోగులు ఇటువంటి ప్రచారంచేసేటప్పుడు తమకు కాముగా ఇయటపడకుండా ఎవరో ఒకరిపై నెట్టడం మామూలే.

యుద్ధంలో ఇండియా కోల్పోయిన విమానాలను భర్తీ చేసుకోవడానికే ఈ విమానాలను రష్యా బదిలీచేసినట్లు టైమ్స్ పేర్కొన్నది.

అయితే, ఈ వార్తకు ఎట్టి ఆధారాలు లేవని భారత రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలవారు చెప్పారు.

"టైమ్స్" పత్రిక కథనం దురుద్దేశంతో కూడినదని, తమ చర్యలను కప్పిపుచ్చుకొనడానికి అమెరికా అధికారులు చేస్తున్న ప్రయత్నమని, అంతేకాకుండా ఇండియా, రష్యా, ఈజిప్టుల మధ్య సంబంధాలను చెడగొట్టడానికి ఉద్దేశించిందని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

కదలిన డిసెంబర్‌లో పాకిస్తాన్‌కు జోర్డాన్, లిబియా, తదితర అరబ్ దేశాల ద్వారా అమెరికా ఆయుధాలను, విమానాలను అందజేసినట్లు అమెరికన్ పత్రికలలో వార్తలు వెలవడుతున్న తరుణంలో టైమ్స్ ఈ వార్త ప్రచురించిందని రాజకీయ అధికారులు వ్యాఖ్యానించారు.

మూడవ పక్షంద్వారా పాకిస్తాన్‌కు తిరిగి పెట్టబడిన ఆయుధాలు సరఫరాచేయడానికి అమెరికా మరొక పాలి ఉత్పత్తిచేయవచ్చునని కూడా వార్తలు వస్తున్నాయని అమెరికా అధికారులు ఈ కథనాన్ని ప్రచార చేస్తున్నారని ఆ అధికారులు వ్యాఖ్యానించారు.

జోర్డాన్, లిబియాలు రహస్యంగా అమెరికాలో తయారైన జెట్టను పాకిస్తాన్‌కు తరలిస్తున్న సమయంలోనే ఇండియాకు రష్యా విమానాలను తరలించడం జరిగిందని టైమ్స్ పేర్కొన్నది.

ఈజిప్టు నుంచి విమానాలను రష్యా ఇండియాకు తరలించినందుకు ప్రెసిడెంట్ సాదత్ తీవ్ర విరసనలు తెలిపినట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఈజిప్టును గట్టిగా సమర్థించడానికి కరాకరించిన సోవియట్ యూనియన్ ఇండో-పాక్ యుద్ధంలో ఇండియాను గట్టిగా బలపరుస్తున్నదని కూడా సాదత్ ఆరోపించారట.

ఈజిప్టు, రష్యాల మధ్య, ఈజిప్టు, ఇండియాల మధ్య విభేదాలను సృష్టించడానికికూడా అమెరికా యత్నిస్తున్నట్లు కానవస్తున్నదని అధికారులు వ్యాఖ్యానించారు.

"పాకిస్తాన్ మరొక యుద్ధంచేయలేదు"

రష్యన్ నిపుణుని అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 31— అమెరికా ప్రోత్సాహంతో పాకిస్తాన్ ఆధ్యక్షతనధాలో ఇండియాపై మరొక యుద్ధం ప్రారంభించాలనే ఒక రష్యన్ నిపుణుడు అభిప్రాయపడ్డాడు.

మాస్కోలోని ఇండియా, దక్షిణఆసియా కాంతి అధిపతి డాక్టర్ జి. జి. కొటోవిస్కి పత్రికలవారితో మాట్లాడుతూ, పాకిస్తాన్ పరిస్థితి గణనీయంగా మారిందని అందుచేత అద్యతన భారిలో మరొకయుద్ధాన్ని గురించి ఆలోచించడంలేదని అన్నారు.

ప్రస్తుతం బంగ్లాదేశ్‌గా మారిన ప్రాంతం పాకిస్తాన్ నుంచి విడిపోవడంతో పాకిస్తాన్‌లో అంతరంగిక పరిస్థితి పూర్తిగా మారిందని అన్నారు.

కాశ్మీర్‌లో జరిగిన పెక్కు సాధారణ ఎన్నికలలో ప్రజలు తమ స్వయం నిర్ణయాధికార హక్కులను వ్యక్తపరచారని అన్నారు.

"సత్సంబంధాలకు దోహదం కాబోదు"

విదేశాలనుంచి పాకిస్తాన్ ఆయుధ సేకరణపై శ్రీ స్వర్ణసింగ్ వ్యాఖ్య

కాబూల్, మాస్కోల పర్యటనకు పయనం

న్యూఢిల్లీ, మార్చి 31—

కొన్ని దేశాలు సరఫరా చేసిన ఆయుధాలతో పాకిస్తాన్ తన సైనిక బలాన్ని తిరిగి పెంచుకొన్నట్లుగా వచ్చిన వార్తలు నిజమే అయితే భారత పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు త్వరగా మామూలు స్థాయికి రావడానికి దోహదం చేయదని భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు ప్రకటించారు.

పాకిస్తాన్ ఆయుధాలను సంపాదించినట్లుగా రాష్ట్రాలనుంచి వచ్చిన పత్రికల వార్తపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

యుద్ధోన్మాదదృష్ట్యా తన జేమాలికి లేదా ఉపఖండం జేమాలికి దోహదం చేయకూడదన్న సంగతి పాకిస్తాన్ గుర్తించాలని కూడా ఆయన సలహాఇచ్చారు.

కాబూల్ మాస్కోల పర్యటనకు విమానం ఎక్కబోయేముందు విలేకరులతో మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు ఆయుధాలసప్లయి జరిగినట్లు వచ్చిన వార్తలవల్ల ఇండియా తన జేమంకోసం నిరంతరం మనం జాగరూకతతో వుండ వలసిన అవశ్యకత పెరిగిందని అన్నారు.

ఇండియా పాకిస్తాన్ మధ్య ఇటువంటి పొరుగు సత్సంబంధాలు పురుద్ధరించడానికి గాను రెండు దేశాలు పరస్పర ప్రయోజనాల కోసం సహకరించుకొనడం అవసరమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులను కాబూల్‌లో కలవకుండా అవకాశాలు కలవంటూ కొన్ని పత్రికలలో దుష్ప్రచారాలు వచ్చినందుకు విస్మయం ప్రకటించారు.

"అందులో నిజం ఏమీలేదు" అని శ్రీ స్వర్ణసింగ్ స్పష్టం చేశారు.

రైలు ప్రమాదం

జాహ్వాస్‌ఫర్స్, మార్చి 31— ఉత్తర ట్రాన్సువాల్‌లో నేటి ఉదయం ప్రయాణికులు ఎక్కిన దుర్ఘటనలో కనీసం 32 మంది మరణించారు, 185 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదానికి విధ్వంసకర్యకారణం కావచ్చునని అధికారులు పేర్కొన్నారు.

"ఈజిప్టు నుంచి ఇండియాకు రష్యా విమానాలను తరలించలేదు"

"న్యూయార్క్ టైమ్స్"లో వచ్చిన వార్తకు ఎట్టి ఆధారాలు లేవని ఢిల్లీ వర్గాల ఖండన

తమ చర్యలను కప్పిపుచ్చుకొనడానికి వాషింగ్టన్ అధికారులు చేస్తున్న యత్నమని నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 30—

ఇండో-పాక్ యుద్ధకాలంలో ఈజిప్టు నుంచి సోవియెట్ యూనియన్ ఇండియాకు 15 మిగ్-21 విమానాలను, టి యు-16 బాంబర్లను తరలించినట్లు న్యూయార్క్ టైమ్స్‌లో ప్రచురించిన వార్త "పూర్తి అబద్ధం" అని ఇక్కడ అధికార వర్గాలవారు వర్ణించారు.

ఇది తమకు వచ్చిన యూరోపియన్ రాజ్యాల దౌత్యవర్గాలద్వారా మాత్రమే కాక, తమకు కాముగా తెలిసినట్లు అమెరికా అధికారులు చెప్పినట్లు "టైమ్స్" పత్రిక ప్రచురించింది.

అమెరికా విదేశాంగ శాఖ, వైట్‌హౌస్ ఉద్యోగులు ఇటువంటి ప్రచారంచేసేటప్పుడు తమకు కాముగా ఇయటపడకుండా ఎవరో ఒకరిపై నెట్టడం మామూలే.

యుద్ధంలో ఇండియా కోల్పోయిన విమానాలను భర్తీ చేసుకోవడానికే ఈ విమానాలను రష్యా బదిలీచేసినట్లు టైమ్స్ పేర్కొన్నది.

అయితే, ఈ వార్తకు ఎట్టి ఆధారాలు లేవని భారత రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలవారు చెప్పారు.

"టైమ్స్" పత్రిక కథనం దురుద్దేశంతో కూడినదని, తమ చర్యలను కప్పిపుచ్చుకొనడానికి అమెరికా అధికారులు చేస్తున్న ప్రయత్నమని, అంతేకాకుండా ఇండియా, రష్యా, ఈజిప్టుల మధ్య సంబంధాలను చెడగొట్టడానికి ఉద్దేశించిందని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

కదలిన డిసెంబర్‌లో పాకిస్తాన్‌కు జోర్డాన్, లిబియా, తదితర అరబ్ దేశాల ద్వారా అమెరికా ఆయుధాలను, విమానాలను అందజేసినట్లు అమెరికన్ పత్రికలలో వార్తలు వెలవడుతున్న తరుణంలో టైమ్స్ ఈ వార్త ప్రచురించిందని రాజకీయ అధికారులు వ్యాఖ్యానించారు.

మూడవ పక్షంద్వారా పాకిస్తాన్‌కు తిరిగి పెట్టబడిన ఆయుధాలు సరఫరాచేయడానికి అమెరికా మరొక పాలి ఉత్పత్తిచేయవచ్చునని కూడా వార్తలు వస్తున్నాయని అమెరికా అధికారులు ఈ కథనాన్ని ప్రచార చేస్తున్నారని ఆ అధికారులు వ్యాఖ్యానించారు.

జోర్డాన్, లిబియాలు రహస్యంగా అమెరికాలో తయారైన జెట్టను పాకిస్తాన్‌కు తరలిస్తున్న సమయంలోనే ఇండియాకు రష్యా విమానాలను తరలించడం జరిగిందని టైమ్స్ పేర్కొన్నది.

ఈజిప్టు నుంచి విమానాలను రష్యా ఇండియాకు తరలించినందుకు ప్రెసిడెంట్ సాదత్ తీవ్ర విరసనలు తెలిపినట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఈజిప్టును గట్టిగా సమర్థించడానికి కరాకరించిన సోవియట్ యూనియన్ ఇండో-పాక్ యుద్ధంలో ఇండియాను గట్టిగా బలపరుస్తున్నదని కూడా సాదత్ ఆరోపించారట.

ఈజిప్టు, రష్యాల మధ్య, ఈజిప్టు, ఇండియాల మధ్య విభేదాలను సృష్టించడానికికూడా అమెరికా యత్నిస్తున్నట్లు కానవస్తున్నదని అధికారులు వ్యాఖ్యానించారు.

ప్రముఖ సినీ నటి మీనాకుమారి మృతి

బొంబాయి, మార్చి 31— ప్రముఖ హిందీ నటి శ్రీమతి మీనాకుమారి నేటి సాయంత్రం ఇక్కడ ఒక ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లో మరణించారు.

కాలేయం వ్యాధి కారణంగా ఆమె గత మంగళవారం ఆస్పత్రిలో చేరారు. నేటి సాయంత్రం 3.30 గంటలకు ఆమె మరణించారు.

శ్రీమతి మీనాకుమారి వయస్సు 40 సంవత్సరాలు. తమ దాదాపు నూరు చిత్రాలలో నటించారు.

'తగిన సమయంలో ఆహార ధాన్య వాణిజ్యం జాతీయం'

అసెంబ్లీలో సివిల్ సప్లయిశాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు హామీ

కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానం ఉపసంహరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, మార్చి 31—

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం గురించి తగిన సమయంలో పరిశీలించవచ్చునని సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు అసెంబ్లీలో హామీనిచ్చారు.

ఈ హామీ తదనంతర ఆహారధాన్యాల టోకువాణిజ్యాన్ని జాతీయం చేయాలని విధానంచేసే తీర్మానాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఉపసంహరించుకొన్నారు.

ఉత్పత్తిదారులకు, వాడకందారులకు కూడా వరసమైన ధరలు గిట్టుబాటుకావడానికి ఆహారధాన్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలని శ్రీ మందపాటి నాగిరెడ్డి తమ తీర్మానంలో పేర్కొన్నారు.

నేడు శాసనసభలో అనధికార కార్యక్రమం నిర్వహించారు.

తన్నుకు మంత్రి సమాధానం చెబుతూ, మన రాష్ట్రం మిగులురాష్ట్రం కావడంవలన ప్రస్తుతానికి ఆహార ధాన్యం టోకు, చిల్లర వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించవలసిన అవసరం లేదని అన్నారు. ఉన్నలో 14 మంది సభ్యులు పాల్గొన్నారు.

అయితే కాంగ్రెసుపార్టీ విధానాన్ని అనుసరించి అవసరమైనప్పుడు ఈ సమస్యను పరిశీలించవచ్చునని మంత్రి అన్నారు.

1946 లో పశ్చిమ ఆంధ్ర కేసరి ప్రకాశంగారు ప్రతిపాదించిన ఉత్పత్తిదారుల వినియోగదారుల సహకార సంఘాలను పునరుద్ధరించాలని ఒక కాంగ్రెసు సభ్యుడు చేసిన సూచనను మంత్రి ప్రస్తావించి, ఈ విషయం పరిశీలించవచ్చునని అన్నారు.

తీర్మానానికి అన్ని పార్టీలనుంచి సమర్థన వచ్చింది.

ప్రభుత్వ ఆహారధాన్యాల వాణిజ్యసంస్థలో నిర్వహణ వ్యయం అధికంగా వుందని, ఈ సంస్థ అటు వ్యాపారులకు, ఇటు వినియోగదారులకు కూడా ప్రయోజనకరంగా లేదని సభ్యులు విమర్శించారు.

వ్యాపారులకు కూడా సరసమైన లాభ శాతం లేదని, వినియోగదారులకు కూడా సమంజసమైన ధరకు ఆహారధాన్యాలను సప్లయి చేయడం లేదని సభ్యులు విమర్శించారు.

అందుచేత ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ స్థానే ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు.

తీర్మానాన్ని శ్రీ పి. నాగిరెడ్డి ప్రతిపాదిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర అభించడం లేదని విమర్శించారు. మిల్లర్లు, మధ్యదళారీలు హెచ్చు లాభాలను పొందుతున్నారని ఆయనఆరోపించారు.

ఇతర రాష్ట్రాలకు నియ్యం ఎగుమతికి మిల్లర్లకు అనుమతించడంవలన రాష్ట్రంలో ప్రస్తుతం ఆహార ధాన్యాల నిలువలు గణ్యం పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు.

మిల్లర్లకు సర్కిల్లు మంజూరుచేయడంలో అధికారంలో వున్నవారు పెద్దగా ధనార్జన చేశారని ఆయన ఆరోపించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. వి. కె. రావు మాట్లాడుతూ కడచిన అయిదు సంవత్సరాలలోను నియ్యం ధర రెట్టింపు అయిందని అన్నారు. అయిదు సంవత్సరాల క్రితం కిలో నియ్యం 75 పైసలకు విక్రయించేవారని అన్నారు.

ఆహారధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకొనాలని, మధ్యదళారీలను రద్దుచేయాలని శ్రీ పి. వి. కె. రావు సూచించారు. ఆహార ధాన్యాల అక్రమ రవాణా ఇతరాలకి అధికారులకు తగిన ప్రోత్సాహం లేదని ఆయన విమర్శించారు.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆహారధాన్యాల వాణిజ్య సంస్థ నిర్వహణను తీవ్రంగా విమర్శించారు. మరొకసంస్థ ద్వారా ఆహారధాన్యాల వాణిజ్యం నిర్వహించాలని ఆయన సూచించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ దీపాటి వరకుమారనాయుడు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆహారధాన్యాల వాణిజ్య సంస్థ స్థానే మరొక సంస్థను ఏర్పాటుచేయాలని సూచించారు.

శ్రీమతి ఈశ్వరీబాయి మాట్లాడుతూ ఆహారధాన్యాల ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా చేయడంవలన ధర పెరుగుతున్నదని. అందుచేత ప్రభుత్వం ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయాలని సూచించారు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి ఎం. తమమ్మ మాట్లాడుతూ పేదప్రజల సమస్యలను గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించాలని అన్నారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డి తీర్మానంలోని భావాన్ని సమర్థించారు.

ఉత్పత్తిదారుల, వినియోగదారుల సహకార సంఘాలు

కాంగ్రెసు సభ్యులు శ్రీ అక్కిరాజు భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్పత్తిదారుల, వినియోగదారుల సహకార సంఘాలను గ్రామస్థాయిలో ఏర్పాటుచేయాలని కోరారు.

ఇండిపెండెంట్ సభ్యులు డాక్టర్ వి. చక్రధరరావు మాట్లాడుతూ ప్రభుత్వం

(మిగతా 2 వ పేజీలో)

శాసనసభకు ఎన్నికైన సమితి అధ్యక్షులు

పూర్వపు పదవులకు రాజీనామా చేయవలసిన అవసరంలేదన్న ఉత్తర్వుపై సభ్యుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, మార్చి 31—

ఇటీవల శాసనసభకు ఎన్నికైన సమితి అధ్యక్షులు, తమ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనవసరం లేదని, మార్చి 25వ తేదీన జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులపై నేడు శాసన సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆక్షేపణ తెలిపారు.

ఒకేవ్యక్తి రెండు పదవులు నిర్వహించరాదని, ఏదో ఒక పదవికి 15 రోజులలోగా రాజీనామాచేయాలని నిబంధనలు వున్నాయని, ఈ ఉత్తర్వులు తీవ్రమైనవిగా పరిగణించడం జరుగుతుందని. ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ శ్రీనివాసరెడ్డి సభ దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ అంశంపై సభ చర్చించడానికి స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి అనుమతించారు. సభ్యులు సవివరంగా తమ అభిప్రాయాలు తెలుపవలసిందిగా కోరారు.

సమితి అధ్యక్షులు శాసన సభకు ఎన్నికైతే, అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని నిబంధించి అవకాశం కల్పించ కోరలేదు అని ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి వాదించారు.

ఈ విషయంపై కొందరు సభ్యులు రాయబారం జరపగా వ్యాయశాఖ మంత్రిని, న్యాయశాఖను సంప్రతించి, ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీచేసింది అని ఎందుకు రాష్ట్రమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి పేర్కొన్నారు.

"ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ పి. వి. కె. రావు లేని, ఈ ఉత్తర్వులు చట్టాన్ని దిక్కరిస్తున్నాయి. ఈ విషయంపై అడ్వకేట్

(మిగతా 3 వ పేజీలో)

1972 ఏప్రిల్ 1 శనివారం
శ్రీ పరీధావి నామ సంవత్సర చైత్ర బహుళ విదియ
విదియ: ఉ॥ 6–12 స్వాతి: రా॥ 10–32
వర్జ్యం: తె॥ 5–50 నుంచి

1972 ఏప్రిల్ 2 ఆదివారం
శ్రీ పరీధావి నామ సంవత్సర చైత్ర బహుళ తదియ
తదియ: ఉ॥ 8.40 విశాఖ: రా॥ 1–30
శేష వర్జ్యం: ఉ॥ 7–34 వరకు
వర్జ్యం: తె॥ 5–59 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఆకస్మిక యాత్ర

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ మాస్కో వెడుతున్నట్లు వచ్చిన వార్త ఆశ్చర్యం కలగజేస్తుంది. ఇండో-పాకిస్తాన్ సమస్యలపై చర్చలకు రావలసిందని ఆయనకు మాస్కోనుంచి ఆకస్మికంగా ఆహ్వానం వచ్చి వుండవచ్చు.

అయితే, అటువంటిదేమీ లేదని విదేశాంగ శాఖ చెబుతున్నది. శ్రీ స్వర్ణ సింగ్ ముందుగా వెడుతున్నది కాబూల్‌కు. అక్కడ ఏటా జరిగే చర్చలలో పాల్గొన్న తర్వాత సరాసరి తిరుగుప్రయాణానికి కొన్ని ఇబ్బందులున్నందున ఆయన మాస్కో వెళ్లి, అక్కడి నుంచి ఢిల్లీ రానున్నారట. ఈ వివరణ ఏమంత విశ్వసనీయంగా కనబడదు. ఆయన మాస్కోలో మూడు రోజులు వుండబోతున్నారు. ఇండో-పాక్ సమస్యలపై రష్యా అభిప్రాయాన్ని తెలుసుకొనడానికే ఆయన మాస్కో ప్రయాణం తలపెట్టి వుండవచ్చు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో ఇటీవల మాస్కో వెళ్లివచ్చారు. ఇండో-పాక్ యుద్ధ సమయంలో ఇండియాను రష్యా సమర్థించినందుకు, బంగ్లాదేశ్‌ను గుర్తించినందుకు, మొత్తంపై ఇండియాకు రష్యా సన్నిహితమైనందుకు ప్రెసిడెంట్ భుట్టో మొదట కినిసినా, ఆ తర్వాత ఆయన ఈ పరిస్థితితో రాజీపడ్డారు. రష్యాను మంచిచేసుకొనడానికి, తనతో శాంతి సంభాషణలకు ఇండియాను ఒప్పించడంలో తోడ్పడవలసిందిగా కోరడానికి ఆయన మాస్కో వెళ్లి వుండవచ్చు. ఆయన కోర్కెను మాస్కో మన్నించిందనే భావించవచ్చునేమో. లేకపోతే మాస్కోనుంచి తిరిగి రాగానే, తాను రష్యన్ నాయకులతో జరిపిన చర్చలపట్ల భుట్టో సంతృప్తి వెల్లడించి వుండరు.

పాకిస్తాన్‌తో శాంతి సంభాషణలకు ఇండియా సుముఖంగా లేదు. అవి జరిగాలనే అది కోరుతున్నది. అయితే, ముందుగా తమ యుద్ధ ఖయిదీలను విడుదల చేయాలని ప్రెసిడెంట్ భుట్టో కోరుతున్నారు కాని, ఇందుకు ఇండియా అంగీకరించలేదు. యుద్ధ ఖయిదీల సమస్య ఇండియాకు మాత్రమే సంబంధించింది కాదు. బంగ్లాదేశ్‌కు కూడా దానితో ప్రమేయం వున్నది. అందుచేత దాన్ని శాంతి చర్చల నుంచి వేరుగా పరిగణించడానికి వీలులేదు.

పాకిస్తాన్ ఇంతవరకు బంగ్లాదేశ్‌ను గుర్తించలేదు. కాశ్మీర్ వివాదాన్ని విస్మరించలేదు. ఇండియా పట్ల విద్వేషాన్ని విడనాడలేదు. ఈ సమస్యలన్నిటిని యథాతథంగా మిగిల్చి, శాంతి సంభాషణలను ప్రారంభించడం వల్ల ప్రయోజనం వుండదు.

పాకిస్తాన్ ఇప్పటికి నాలుగుసార్లు ఇండియాపై దాడిచేసింది. ఎప్పటికప్పుడు పాకిస్తాన్ నుంచి యుద్ధ ప్రమాదాన్ని ఇండియా ఎదుర్కోవలసి వస్తున్నది. ఈ పరిస్థితికి శాశ్వతంగా స్వస్తి జరగాలి. అందువలనే పాకిస్తాన్‌తో ఏ శాంతి సంభాషణలు జరిగినా, భారత ఉపఖండంలో శాశ్వత శాంతిని స్థాపించే విస్తృతాశయంతోనే జరగాలి.

ఇందుకు పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో అంగీకరించడంలేదు. శాశ్వత శాంతిని ఒక్కసారిగా సాధించలేమని, ఒక్కొక్కసారికి ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటే చాలునని ఆయన భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ భుట్టో తన ఆలోచనలను రష్యన్ నాయకులకు వివరించి వుండవచ్చు. వారు ఆయన అభిప్రాయంతో కొంతవరకు ఏకీభవించినట్లు వచ్చిన వార్తలు ఎంతవరకు నిజమో తెలియదు. ముందుగా యుద్ధ ఖయిదీలలో కొందరినైనా విడిచిపెడితే, ఇటీవలి యుద్ధంలో ఆక్రమించుకున్న భూభాగాలలో కొన్నిటినుంచి ఉపసంహరించుకుంటే శాంతి సంభాషణలకు రావడానికి భుట్టోపై వత్తిడి నట్లు కాగలదని వారు భావిస్తూ వుండవచ్చు.

ఏమైనా, ఇది ఇండియా అత్యంత జాగరూకతతో వ్యవహరించవలసిన సమయం.

తాష్కెంట్ సమావేశం నేర్పిన గుణపాఠాన్ని మనం మరచిపోరాదు. ఆ సమావేశం నిష్ఫలమైపోయింది. ఆ సమావేశంలో జరిగిన ఒప్పందాన్ని పాకిస్తాన్ ఎన్నడు పాటించలేదు. తిరిగి అటువంటి ఒప్పందమే జరిగినా దాన్ని పాకిస్తాన్ మన్నించగలదని ఆశించలేము.

అందువల్ల ఈసారి మరొకరి ప్రమేయం లేకుండా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ముఖాముఖి చర్చలే జరిగినా, ఉపఖండంలో శాశ్వత శాంతిని సాధించే లక్ష్యంతోనే జరగాలి. ఇందులో ఎవరి ఒత్తిడికి ఇండియా లొంగిపోయినా, కడచిన ఏడాది జరిగిన సంఘటనలు వృథా కాగలవు.

వియత్నాంలో తిరిగి కమ్యూనిస్టు దళాల దాడి

సైగాన్ సైనిక స్థావరాలపై శతఘ్ని కాల్పులు

సైగాన్, మార్చి 31— దక్షిణ వియత్నాం మండలం పొడవున ఉత్తర వియత్నాం దళాలు దక్షిణ వియత్నాం స్థావరాలపై పెద్ద ఎత్తున దాడిని ప్రారంభించాయి.

దక్షిణ వియత్నాం స్థావరాలపై ఉత్తర వియత్నాం శతఘ్నులు తీవ్రంగా కాల్పులు జరుపుతున్నాయి.

ఇంత తీవ్రంగా మున్నెన్నడు ఉత్తర వియత్నాం శతఘ్ని కాల్పులు జరగలేదు. ఈ కాల్పులతో కమ్యూనిస్టుదాడి ప్రారంభ మయినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

లావోస్‌పై అమెరికన్ బి-27 విమానాన్ని కమ్యూనిస్టు దళాలు కూల్చివేశాయి.

జంటనగరాలలో మంచినీటి కొరత

ఎదుర్కొనడానికి ప్రభుత్వం చర్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — జంటనగరాలలో మంచినీటి కొరతను ఎదుర్కొనేందుకు గొట్టపుబావులు మొదలైన అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్లు మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు పత్రికలవారితో అన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రదేశాలతోసహా, మొత్తం 80 చోట్ల గొట్టపు బావులను నెలకొల్పడానికి ఎన్నిక చేసినట్లు ఆయన చెప్పారు. భూగర్భ జలాన్ని పత్రికాన్ని పూర్తిగా వినియోగించారని, అని ఏమి నిమిత్తం రెండు రిగ్గులను ఉపయోగించమన్నట్లు మంత్రి తెలియజేశారు.

ప్రజలకు ఉపయోగపడే విధంగా జంటనగరాలలో వంద స్టాండ్‌పోస్టులను నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు.

నీటికొరతను ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడానికి మంత్రి వివిధ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.

జోరాన్ రాజు పథకం

ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్: విమర్శ

కయిరో, మార్చి 31— జోర్డాన్ నది రెండు ఎత్తుల ప్రాంతాన్ని ఒక సమాన్యగా రూపొందించాలనే జోర్డాన్ రాజు పథకాన్ని ఈజిప్ట్ ప్రెసిడెంట్ సాదత్ విమర్శించారు. పాలస్తీనా సమస్య అనేది లేకుండా చేయడానికి అమెరికా ఈ పథకాన్ని తయారు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

జోర్డాన్ రాజు పథకం అమలు జరిగితే ఇజ్రాయెల్‌తో సంపూర్ణ ఒక సరిహద్దు సమస్యగా తయారు కాగలదని అన్నారు. ఇజ్రాయెల్ షామ్-ఎల్-షేక్ వంటి ప్రాంతాలకోసం ఈజిప్టుతో బేరసారాలకు దిగ లేదని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్‌తో శాంతియుత పరిష్కారం సాధ్యపడదని. అందుచేతనే యుద్ధంచేయాలనే నిర్ణయంలో మార్పులేదని ఆయన అన్నారు.

ఎత్రిమానియా పరిస్థితి తీవ్రరూపం ధరించిందని జోర్డాన్ రాజు ద్వారా అమెరికా పథకం అమలు జరిగితే పరిస్థితి మరింత క్షీణించగలదని ఆయన అగ్రశ్రేణి నాయకులతో సైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

అక్రమిత భూభాగంలో ఒక అంగుళం మేరకూడా విడిచిపెట్టమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డులు

బాల సాహిత్యంపై కవయిత్రులకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— బాల సాహిత్యంక్రింద తెలుగులో ఉత్తమ నవల, కథారూపంలో తెలుగు సాహిత్య చరిత్రగా ప్రాసే పదిమంది కవయిత్రులకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పది అవార్డులను ప్రకటించింది.

ఒక్కొక్క అవార్డువిలువ రూ. 1 001ది వుంటుంది.

కవయిత్రుల సహా సంఘం సిఫారసుల మేరకు, ప్రదేశ్ సాహిత్య అకాడమీ ఈ అవార్డులను ప్రకటించింది.

15 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల కోసం రచించే ఈ రచనలు 75 పేజీల నవలగా గాని, కథారూపంలో 75 పేజీల తెలుగు సాహిత్యం చరిత్రగా గా నివుండాలి.

ప్రాతిపదికలను రెండింటికి సంబంధించి వుంటుంది.

ఎంపికైన స్వీకరించడానికి ఆఖరి రోజు 1972 సెప్టెంబరు 30వ తేదీ.

విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ

ఎనిమిదేళ్ళలో నిర్మాణం పూర్తి

న్యూఢిల్లీ, మార్చి 31— విజయనగరం విశాఖపట్నంలోఉక్కుఫ్యాక్టరీనిర్మాణంఇప్పటి నుంచి సుమారు ఎనిమిది సంవత్సరాలలో పూర్తిఅగగలదని భావిస్తున్నట్లు నిన్న లోక సభలో మంత్రి శ్రీ ఎస్. మోహన్‌కుమార మంగళం తెలియజేశారు.

శ్రీ ప్రతుదాస్‌పటేల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

విపులాల నివేదిక ప్రకారం పేలం ఉక్కుఫ్యాక్టరీ 1977-78 నుంచి పనిచేయడం ప్రారంభించగలదని ఆశిస్తున్నట్లు మంత్రి శ్రీ మోహన్‌కుమార మంగళం తెలియజేశారు.

అసెంబ్లీల ఎన్నికలు జరిగిన తీరు

లోకసభలో ప్రతిపక్షం సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 31— లోకసభలో నిన్న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంలో రెండుగంటలపాటు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రాధాన్యత వహించాయి.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ, తమ లోపాలను కప్పిపుచ్చుకోడానికి అసెంబ్లీ ఎన్నికలలో అక్రమాలు, అన్యాయాలు జరిగాయని ఆరోపణలు చేస్తున్నారని జనసంఘ్, మార్క్సిస్టు పార్టీలను తీవ్రంగా విమర్శించారు. హింసాచర్యలు, కులమతతత్వాల విధానాలను ప్రజలు తిరస్కరించినందువల్ల ఆ పార్టీలకు ఎన్నికలలో అపజయాలు కలిగాయని ఆయన అన్నారు.

మార్క్సిస్టు పక్షనేత శ్రీ దినేన్ భట్టాచార్య మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు ఎలా జరిగాయో విస్పష్టత వ్యక్తులతో వివరణ జరిపించాలని కోరారు.

కాంగ్రెసు విజయం సాధించడానికి హామీగా, పోలింగ్ కేంద్రాలను ఆక్రమించుకోవడం, తమ ఓటుహక్కును వినియోగించుకోనీయకుండా కొంతమంది ఓటర్లను అరికట్టడంవంటి అక్రమాలకు న్యూఢిల్లీలో వున్నతస్థాయిలో "ఆజ్ఞ" జరిగిందని ఆయన ఆరోపించారు.

చర్చ సందర్భంలో పోలరిస్టు పార్టీ పక్షనేత శ్రీ సమరేగుహ మాట్లాడుతూ, వేజాజిమలాసవంద్రిబోస్ మృతిపై విచారణ జరుపుతున్న జోస్లాకమిటీని లోక్ సభ్యులు బహిష్కరించడం చెప్పే పార్టీలాలోని ప్రాంతాలకి వెళ్ళడానికి అనుమతి ఇవ్వవలసిందని కోరారు.

నిన్న రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను తిరిగి ప్రారంభిస్తూ కాంగ్రెసు పక్షనేత శ్రీ కమలాపతి, దేశంలోని విదేశీ బ్యాంకులు జాతీయకరణ గురించి రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించనందుకు విచారం వెలిబుచ్చారు.

పాకిస్తాన్‌తో జరిగిన సంభాషణలలో దృఢవైఖరితో వుండాలన్నారు. బంగ్లాదేశ్ సమస్యపై పాకిస్తాన్, అమెరికా అభిప్రాయాలను జనసంఘ్. కొంతమంది ఇతరులు వెలిబుచ్చడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

నిత్యావసర వస్తువుల ధరల అదుపుకు బిల్లు

ఉత్పత్తి, రవాణా పద్ధతులతో సహా నిత్యావసర వస్తువుల ధరలు 125 శాతానికి మించకుండా వుండేటట్లు చూడడానికి అవకాశం కల్పించే అనధికార బిలును నిన్న లోకసభలో డాక్టర్ కర్ణిసింగ్ ప్రవేశపెట్టారు.

మత, భాషా ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోడానికి ఉద్దేశించిన మరింత కట్టుదిట్టం చేసే అనధికార బిలుపై లోకసభలో నిన్న అనేకంగా చర్చ జరిగింది.

బిల్లును ప్రతిపాదించిన కాంగ్రెసు పక్షనేత శ్రీమతి సుభద్రా జోషి మాట్లాడుతూ, దేశ సమైక్యతకు అటువంటి సంస్థలు ప్రమాదకరంగా తయారైనాయన్నారు. దేశ ఐక్యతకు వృద్ధిని కూడా అరికడుతున్నాయన్నారు. అటువంటి సంస్థల కార్యక్రమాలను అరికట్టడానికి చట్టాలను మరింత పటిష్టపరచడం ప్రభుత్వం కనీస కర్తవ్యమని అభిప్రాయపడ్డారు.

చర్చ సందర్భంలో జనసంఘ్ కాంగ్రెసు సభ్యులమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

మణిపూర్ స్పీకర్‌గా చంద్రమణిసింగ్ ఎన్నిక

ఇంఫాల్, మార్చి 31— మణిపూర్ శాసన సభకు యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన డాక్టర్ ఎల్. చంద్రమణి సింగ్ స్పీకర్‌గా ఎన్నికైనారు.

బాగోర్ సంస్కృతి అవశేషాలు

కొత్త పరిశోధనలలో వెలడి

జైపూర్, మార్చి 31— ఇటీవల జరిగిన పురాతత్వ పరిశోధనలో జైపూర్ సమీప ప్రాంతంలో విరాజిల్లిన ప్రాచీన బాగోర్ సంస్కృతిని వెలుగులోకి తీసికొని వచ్చాయి.

బాగోర్ పద్ధ జరిపిన త్రవ్వకాల పరిశోధనలో జైపూర్ జిల్లాలో ఈ ప్రాచీన సంస్కృతి అవశేషాలు కొన్నిబయల్పడ్డాయి. ఇవి రాజస్థాన్ చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించాయి బాగోర్‌యొక్క అయిదువేల సంవత్సరాల క్రితం ఇసుక ప్రాంతాలలో జీవిస్తూ వుండేవారని. వారు రాతి పరికరాలను ఉపయోగించే వారని ఈపరిశోధనలు తెల్పుతున్నాయి.

పడవ ప్రమాదంలో పదిమంది దుర్మరణం

రాజకోటవద్ద దుర్ఘటన

రాజకోట, మార్చి 31— నిన్న ఇక్కడికి సుమారు 300 కిలోమీటర్ల దూరంలో వున్న ఊనా నదిలో ఒక పడవ బోల్తాపడగా అర్జుడు పిల్లలతోసహా కనీసం ఎనిమిది మంది నీటిమునిగి లోయ మరణించినట్లు తొలివార్తలు తెల్పుతున్నాయి.

పెక్కుమంది జాడ తెలియకుండా వున్నందున మృతులసంఖ్య హెచ్చుగా వుండవచ్చునని భయపడుతున్నారు.

నదిదాటుతూ జరిగిన దైవ్రదుర్ఘటన ఉత్సవంలో పాల్గొన్నతర్వాత దాదాపు నలభై మంది ప్రయాణికులు పడవలో తిరిగివస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. కనీసం 13 మందిని కాపాడినామో, సురక్షితంగా ఒడ్డుకు తీసుకొని రావడమో జరిగినట్టు తెలుస్తున్నది.

ఇండియాలో యుద్ధ ఖైదీల శిబిరాలు

సమితి ప్రత్యేకదూత సందర్శించాలని పాకిస్తాన్ అభ్యర్థన

న్యూయార్క్, మార్చి 31— ఇండియాలో యుద్ధ ఖైదీల శిబిరాలలో తీవ్ర పరిస్థితి పరిశీలించడానికి, కనీసం ఒప్పందం అమలుకు బాధ్యత ఉపఖండానికి మరొక సభ్యుడు ఎవరో ఒకరు ఇండియా రావాలని సమితి కార్యదర్శి పాకిస్తాన్ కోరింది.

ఇదివరలో పాకిస్తాన్ తన ప్రతినిధి ఆగాషాహి సమితి కార్యదర్శి డాక్టర్ కర్ణ్‌వాల్‌ను పన్ని కలుసుకొని, పాకిస్తాన్ ప్రభుత్వం అభ్యర్థనను తెలియజేశారు.

పాకిస్తాన్ అభ్యర్థనను ఆయన ప్రతిపూర్వకంగా కూడా సమితికి అందజేశారు. ఆ ఎత్తాన్ని సమితి ఎత్తంగా పత్రికలకు అందజేయాలని ఆయన కోరారు.

ఎల్లప్పుడు పరిశీలనలు లేకుండా సంప్రతింపులకు సిద్ధమని ఇండియా ప్రకటించడం దృష్ట్యా అటి సంప్రతింపులు ప్రారంభించడాన్ని మరికొంతకాలం తాత్సారం చేయడానికి పాకిస్తాన్ ఇట్టి ఎత్తుగడలను అనుసరిస్తున్నదని పరిశీలకులు వాఖ్యానిస్తున్నారు.

ఇండియాలో వున్న 90,000 మంది యుద్ధ ఖైదీలను విడుదల చేయాలని ప్రెసిడెంట్ భుట్టోపై పాకిస్తాన్‌లో తీవ్రమైన వత్తిడి వస్తున్నది.

ధాన్యం వ్యాపారం జాతీయకరణ సమస్య

(1 వ పేజీ తరువాయి)

మహారాష్ట్రకు 50 000 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసిందని రాష్ట్రంలో ప్రజలు ఆహార కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

మార్క్సిస్టు పక్షనేత శ్రీ పి. ఓంకార్ మాట్లాడుతూ ద్రవ్యోల్బణం వలన ధరలు పెరిగాయని. ప్రభుత్వమే స్వయంగా ఆహార ధాన్యాలను ప్రొక్యూర్ చేయాలని. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను వెలికొల్పాలని కోరారు.

కమ్యూనిస్టు పక్షనేత శ్రీ వి. శ్రీకృష్ణ చర్చను ముగిస్తూ ఆహారధాన్యాల ప్రొక్యూర్‌మెంటులో ప్రభుత్వానికి గుత్తాధిపత్యంవుండాలని అన్నారు.

కాంగ్రెసు పార్టీ చేసిన వాగ్దానం అమలుకు ఈ తీర్మానం ఒక పరీక్ష అని శ్రీ శ్రీకృష్ణ అన్నారు.

చర్చకు మంత్రి శ్రీ దత్తా సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ పాదరణంగా మిగులు రాష్ట్రమని అయితే దుర్భిక్షం వలన ప్రస్తుత ఇబ్బందులు వచ్చాయని అన్నారు.

ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనవలసిన అవసరం లేదని. మొత్తం రాష్ట్రంలో చౌక దుకాణాలకు తెరవగల కిలో బియ్యం రూపాయికి విక్రయిస్తున్నామని మంత్రి అన్నారు. బియ్యం చౌకగా సప్లయి చేయడానికి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ప్రభుత్వం కోటి రూపాయలను వ్యయపరచిందని మంత్రి అన్నారు.

ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులలో ఎంతకాలం ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించగలదనే సందేహాన్ని వెలిబుచ్చారు. చౌక దుకాణాలకు ప్రతినెల 80000 టన్నుల మేరకు బియ్యం సప్లయి చేస్తున్నామని ఎంత అవసరమయినా సప్లయి చేయగలమని మంత్రి అన్నారు.

ప్రభుత్వ ఆహారధాన్యాల వాణిజ్య సంస్థ నిర్వహణ తిరువలన వినియోగదారులకి సప్లయి చేసే సందర్భంలో అధిక ధర వుంటున్నదని మంత్రి అన్నారు. పేదలకు కూడా పరిమితమైన ధర లభించగలదని అన్నారు ఈ సంస్థకు ప్రత్యామ్నాయ సంస్థగా ఉత్పత్తిదారులు. వినియోగదారుల సహకార సంఘాలు ఏర్పాటు మార్గమేనని అన్నారు.

పేదలనుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే సూచనను గురించి మంత్రి ప్రస్తావించి. ఈ చర్య పార్టీపరదని, ప్రభుత్వానికి కూడా వివరీతంగా వ్యయం కాగలదని అన్నారు.

పేదలకు గిట్టుబాటు ధరను ఇవ్వాలని, వినియోగదారులకు సరసమైన ధరకుబియ్యం సప్లయి చేయాలనే వాదనలో మంత్రి ఏకీభవించారు.

తాను ఇచ్చిన హామీలదృష్ట్యా తీర్మానాన్ని ఆమోదించుకొనవలసిందిగా ప్రతిపాదకుని మంత్రి కోరారు.

ఉత్పత్తిదారులు, వినియోగదారుల సహకార సంఘాల ఏర్పాటు ఆదరణ పాత్రమయింది కాదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

మంత్రి అర్థవంతమైన హామీనిచ్చిన తరువాత శ్రీ నాగిరెడ్డి తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

ఆహారధాన్యాల కొనుగోలు వసూలీని ప్రభుత్వ ఆహారధాన్యాల సంస్థద్వారా లేదా మరొక ఎజెన్సీ సంస్థద్వారా నిర్వహించాలని ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరను, వినియోగదారులకు సరసమైన ధరలు లభించేందుకు ఈ చర్య దోహదకరమని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కొత్తపల్లిగామం అగ్నిప్రమాదంలో 70 ఇళ్లు దగ్ధం

108 కుటుంబాలకు నిరాశ్రయత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 31— రాజమండ్రి తాలూకా కొత్తపల్లిగ్రామంలో ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు సంభవించిన అగ్నిప్రమాదంలో 70ఇళ్ళు దగ్ధమయ్యాయి. 108 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. ఒకగేదె, ఒకదూడ మంటలకు ఆహుతి అయినవి. కొత్తపల్లిగ్రామం పరిధిలో అగ్నిబాధితులకు 24.25 తేదీలలో ఉచిత భోజన సౌకర్యాలు కల్పించారు. జిల్లా కలెక్టర్, అగ్నిప్రమాదంవల్ల నిరాశ్రయులైన 108 కుటుంబాలవారికి ఇళ్ళు పునర్నిర్మించుకొడానికి నిమిత్తం 60 రూపాయల చొప్పున 6400 రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేశారు.

అగ్నిబాధితులకు వస్త్రాలు పంచిపెట్టడానికి నియ్యరూపాయల మొత్తాన్ని మంజూరు చేశారు.

బంగ్లాదేశ్ గుర్తింపుకు ప్రెసిడెంట్ భుట్టో షరతు

నేషనల్ అవామీపార్టీ, ముస్లిమ్‌లీగ్ నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 31— జాతీయ అసెంబ్లీ ఎదుట భారతదేశంలోని పాక్ యుద్ధఖైదీల సమస్యతో సహా అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని నేషనల్ అవామీ పార్టీ నాయకులు ఖాన్ అబ్దుల్ వాలీఖాన్ నిన్న పునరుద్ఘాటించారు.

ముల్తాన్‌లో పత్రికా న్యాయవాదుల సంఘం సమావేశంలో నిన్న మధ్యాహ్నం ప్రసంగిస్తూ ఆయన పై విషయం చెప్పినట్లు రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసింది. రాజకీయ సమస్యలను రాజకీయంగా పరిష్కరించడంవల్ల తమ పార్టీ విశ్వాసం కలిగి వుందని. హింసా చర్యలకు గాని, ఆందోళన పద్ధతులకుగాని వ్యతిరేకమని శ్రీ వాలీఖాన్ చెప్పారు. ప్రాంతీయ తత్వాలను విడనాడి జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు.

పాక్ యుద్ధఖైదీలను గనుక భారతదేశం విడిచిపెడితే, బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి తాను సిద్ధమేనని ప్రెసిడెంట్ భుట్టో ఇటీవల చేసిన ప్రకటనను శ్రీ వాలీఖాన్, ముస్లిమ్ లీగ్ ప్రధాన కార్యదర్శి మౌలానా మహమ్మద్ క్వాసీం విమర్శించినట్లు బి. బి. సి. తెలియజేసింది. బంగ్లాదేశ్ గుర్తింపు విషయంపై నిర్ణయం చేసే హక్కు జాతీయ అసెంబ్లీకు మాత్రమే ఉందని ఆ ఇద్దరూ తెలియజేశారు.

పీపుల్స్ పార్టీ అధ్యక్షపదవికి భుట్టో రాజీనామా సమస్య

పీపుల్స్ పార్టీ అధ్యక్షపదవికి శ్రీ భుట్టో రాజీనామా చేయాలని కొన్ని రాజకీయ పక్షాల నాయకులు కోరుతున్నారు.

హైదరాబాద్ (సింధు) పట్టణ మధ్య లాహోర్ విమానాశ్రయంవద్ద అగిన్నుడు విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయాన్ని శ్రీ భుట్టో అంగీకరించారు. అయితే జరిగే పద్ధతి తెలియజేయలేదు.

ఆ కోర్కె అసాధారణమైనదని, తన రక్తం ధారబోసి పార్టీని నిర్మించానని, అటువంటప్పుడు తాను పార్టీని ఎలా విడిచిపెట్టగలమా అని భుట్టో ప్రశ్నించారు.

మార్షల్ లా పొడిగింపుకు శ్రీ వాలీఖాన్ వైముఖ్యం

లాహోర్, మార్చి 31— మార్షల్ లాను మరి నాలుగు నెలలపాటు పొడిగించాలన్న ప్రెసిడెంట్ భుట్టో ప్రతిపాదనను వెనువెంటనే అవామీపార్టీ వ్యతిరేకిస్తుంది. ఈ విషయాన్ని ఆ పార్టీ నాయకుడు శ్రీ వాలీఖాన్ ఇన్న ఇక్కడ చెప్పారు.

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగాన్ని అసెంబ్లీ త్వరలోనే రూపొందించగలదని తాను ఆశాభావంతో వున్నట్లు అంతకు ముందు శ్రీ వాలీఖాన్ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

తన పార్టీ కొత్తదే అయినా రాజ్యాంగాన్ని తయారు చేసింది. ఇతర రెండు పార్టీలు రూపొందించిన వాటితో కలిపి పరిశీలిస్తామని శ్రీ ఖాన్ చెప్పారు.

బంగ్లాదేశ్‌లో ఆహార కొరత

అమెరికా విదేశాంగశాఖ అధికారుల అంచనా

వాషింగ్టన్, మార్చి 31— బంగ్లాదేశ్‌లో ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చునని అమెరికా విదేశాంగశాఖ అధికారులు భావిస్తున్నారు.

అయితే ఆ ప్రాంతంనుంచి వస్తున్న వార్తలు అతిశయోక్తులతో కూడినవని అమెరికా విదేశాంగశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

బంగ్లాదేశ్‌లో ఆహార సమస్య లేకపోలేదని, అయితే దానిని పరిష్కరించవచ్చునని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి బార్టెన్‌బ్రే అన్నారు.

ఈ సంవత్సరంలో బంగ్లాదేశ్‌లో 20 లక్షల టన్నుల ఆహారధాన్యాల కొరత ఏర్పడవచ్చునని సమితి పేర్కొనగా తాము కొదనమంపేదని ఆయన అన్నారు

ఇతర దేశాలకు అప్పటికిచిన కొన్ని నౌకలను దారా పెళ్ళవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు.

ఇండియా 500000 టన్నుల ఆహార ధాన్యాలను బంగ్లాదేశ్‌కి పంపగలమని ఇటీవల బాగాం చేసినట్లు ఆయన తెలిపారు. కడచిన ఆరు వారాలలోను అమెరికా 450000 టన్నుల ఆహారధాన్యాలను బంగ్లాదేశ్‌కి పంపాలని ఆత్రుత్వం చేసినట్లు అన్నారు

ఇండియా, అమెరికా ఆహారధాన్యాలు బంగ్లాదేశ్ చేరడంతో మొత్తం కొరతలో దాదాపు సగభాగం తగ్గగలదని అన్నారు.

జనవాక్కు

జిల్లాలో బస్సు పెట్టలు

మహబూబ్‌నగరం జిల్లా జడ్చర్ల పెద్ద వ్యాపార కేంద్రం. ఇక్కడి ఇంతవరకు బస్సుపెట్టలు లేకుండా లేదు. ఇక్కడినుంచి రోజుకు వేలాదిమంది వ్యాపారులు, ప్రయాణీకులు ఇతర పట్టణాలకు వెడుతుంటారు. ఇక్కడికి రోజు వందలవంతున్నలో బస్సులు వస్తూపోతూవుంటాయి. నిలువ నీడలేక వసతిలలో స్త్రీలు, వృద్ధులు, ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు.

బస్సుల్లోనుండి పడుపాయాడు ప్రయాణీకులు ఈ వేసవిలో మంచినీటికొరకు చాల ఇబ్బంది పడుతున్నారు

అధికారులు గమనించి ప్రయాణీకులకు తగిన సౌకర్యాలను కల్పించి ప్రయాణీకుల బాధలను తొలగించవలసిందిగా కోరుతున్నాను.

జె. వెంకటయ్య.
జడ్చర్ల, మహబూబ్‌నగరం జిల్లా

విద్యార్థులకోసం విద్యుచ్ఛక్తి

25 ఏ తేదీనుంచి విద్యుచ్ఛక్తి వాడకం 25 శాతం కోత విధించారు. ఈ నెల, ఎప్రిల్‌లో యూనివర్సిటీ, హైస్కూళ్ళ విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు తెల్లవారుజామునే లేచి చదువుకోవలసిందే లైట్లు ఉండడంలేదు. ఇందువల్ల విద్యార్థులు చాల ఇబ్బంది పడవలసి వస్తున్నది. కనుక, ఈ నెల, ఎప్రిల్‌లలో తెల్లవారుజామున లేచుగుంటలోపల విద్యార్థులకోసం విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను.

జి. సీస్తి వెంకటసుబ్బారావు.
కొత్తపేట, విజయవాడ.10.

హైదరాబాద్‌లో రిక్ష

భారత విమానదళం సాధించిన విజయాలు

ప్రధాని, రక్షణమంత్రి ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 31—

ఇటీవల యుద్ధంలో భారతీయ విమానదళం సాధించిన నారిత్రాత్మక విజయాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు కొనియాడారు.

భారత విమానదళం 31 వ వార్షికోత్సవం సందర్భంలో రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఆకాశవాణి ద్వారా ప్రసంగిస్తూ, బంగ్లాదేశ్ విముక్తికి విమానదళం గణనీయంగా దోహదం చేసిందని అన్నారు.

బంగ్లాదేశ్‌లో శత్రుప్రదాన సైనికకార్యాయంపై దాడి చేయడం లేకుండా విమాన దాడులను జరపడంద్వారా పాకిస్తాన్ సైనికులు లొంగుబాటును త్వరలో సాధించామని ఆయన అన్నారు.

తూర్పురంగంలో రెండురోజుల పోరాటంలోనే భారత వదాతి దళాలకు, నౌకలకు శత్రు విమానాల దాడినుంచి భారత విమానాలు రక్షణ కల్పించి, శత్రు విమానదళాన్ని నిర్మూలించడం జరిగిందని రక్షణ మంత్రి అన్నారు.

సహజమైన అవరోధాలను అధిగమించడంలో హెలికాప్టర్లు ఎంతో తోడ్పడ్డాయని అన్నారు, హెలికాప్టర్లు లాత్రిలక్షపట్టి చేసి మూడు వేలమంది సైనికులను, 100 టన్నుల సరుకులను చేరవేశాయని అన్నారు.

పశ్చిమ రంగంలో ముందుగా పాకిస్తాన్ విమానాలు మన విమానాశ్రయాలపై దాడి జరిపి తదనంతర మన విమానాలు శత్రు లక్ష్యాలను ధ్వంసం చేశాయని అన్నారు.

మన విమానదళం నిర్వహించిన పాత్ర మన జాతికి గర్వకారణమని ఆయనఅన్నారు.

ప్రధాని సందేశం

భారత విమానదళం నిర్వహించినవాత్రకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా ప్రశంసించారు.

శత్రు స్థావరాలను ధ్వంసంచేయడంలోను, నౌకా, పదాతిదళాలకు తోడ్పడడంలోను మన విమానాలు గణనీయంగా కృషి చేశాయని ప్రధాని అన్నారు.

శాంతికాలంలోకూడా విమానదళం కృషిని ప్రధాని అభినందించారు.



యుగోస్లావియా ఫెడరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మిజాల్కో టొడొరోవిక్ న్యూఢిల్లీలో లోకసభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్‌ను కలుసుకున్నప్పటి ఫొటో

ఉపఖండం పరిస్థితిపై చర్చలకు

స్వర్ణసింగ్ మాస్కో యాత్ర

న్యూఢిల్లీ, మార్చి 30—

ప్రపంచ పరిస్థితిపై—ముఖ్యంగా భారత ఉపఖండంలో పరిణామాలపై సోవియెట్ నాయకులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ మాస్కో వెడుతున్నారు.

ఆయన అక్కడ మూడురోజులపాటు వుంటారు.

బంగ్లా ప్రధాని ముజిబుర్ రహమాన్, పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో ఏర్పాటైన వెంటనే శ్రీ స్వర్ణసింగ్ కూడా మాస్కో వెళ్ళడానికి హెచ్చు ప్రాధాన్యత వుంది. అంతే కాకుండా మే 27 వ తేదీన అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ రష్యా వెడుతున్నారు.

ఆయన కాబూల్‌లో జరిగే ఇండో-అఫ్ఘాన్ కమిషన్ సమావేశానికి హాజరవుతారు. అటుతదనంతర మాస్కో వెడతారు.

శ్రీ స్వర్ణసింగ్ పర్యటన ఏప్రిల్ మూడవ తేదీ నుంచి ప్రారంభమవుతుంది.

మా మాస్కో కార్యక్రమాలను రూపొందించడానికి సోవియెట్ రాయబారి పెగోవ్ నేడు శ్రీ స్వర్ణసింగ్‌ను కలుసుకున్నారు.

ఇదివరకు విదేశాలు వెళ్లేటప్పుడు శ్రీ స్వర్ణసింగ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ నీవియరీ అధికారులను తీసుకొని వెళ్లే వారు అయితే ఈసారి అలా వెళ్ళడం లేదు.

ఉపఖండం సమస్యపై ప్రధాని ఇందిరతో సంభాషణలు జరపడానికి భుట్టో ఎదే పడే సంధ్యిత తెలియజేస్తున్న పరిస్థితిలో రష్యా తాజా అభిప్రాయాలను తెలుసుకొనడానికి విదేశ వ్యవహారాల మంత్రి వెడుతున్నట్టు భావిస్తున్నారు.

సంభాషణలు జరిపేనిమిత్తం తనతో సమావేశానికి ప్రధాని ఇందిరను అంగీకరింప చేయవలసిందని అందరు పట్టుబట్టినందువల్ల ఉపయోగించవలసిందని సోవియెట్ నాయకులను భుట్టో కోరినట్టు దౌత్యవర్గాలు పేర్కొన్నాయి.

ప్రధాని ఇందిర, ప్రెసిడెంట్ భుట్టోల ప్రతిపాదనలు స్థాయిలోనే చర్చలు జరగాలని భుట్టో వాంఛిస్తున్నారట.

ఏప్రిల్ 14 న సెషన్స్ అనంతరం సమావేశం కావడానికి ముందుగానే సంభాషణలు జరగాలని భుట్టో పట్టుపడుతున్నారట.

ప్రెసిడెంట్ భుట్టోతో చర్చల అనంతరం ప్రధాని విదేశ వ్యవహారాల మంత్రి హ్యూమాయున్ నుంచి భారత ప్రభుత్వానికి లేఖ అందినట్లు దౌత్యవర్గాలు భావిస్తున్నాయి.

యుద్ధిష్ఠితి సమస్యపై త్వరలో భారత ప్రభుత్వంతో సంప్రతింపులుండా తన ప్రజలకు భుట్టో ఏదేదో హామీలు ఇస్తున్న వైనాన్ని ఏప్రిల్ 14 లోగా భారత-పాకిస్తాన్ దేశాలమధ్య చర్చలు జరగకపోతే భుట్టో అంతర్జాతీయ వేదికలలో అర్థం కలిగిన ఎత్తిపొడుపులు భావిస్తున్నారు.

చర్చలు జరుగకపోతే తన అధికారంపై సత్యులు విశ్వాసాన్ని పొందడానికి నేషనల్ అసెంబ్లీని సమావేశపరచవలసిన్నుంది ప్రతిపక్ష సభ్యుల పరిస్థితి తన ప్రయోజనానికిలేదు అంటూ వివరిస్తున్నారు.

శ్రీ స్వర్ణసింగ్ మాస్కో నుంచి తిరిగి వచ్చిన తదనంతరనే భుట్టోతో చర్చలు జరిపే సమస్యపై భారత ప్రభుత్వం నిర్ణయం గైకొంటుంది.

భుట్టో పైకి బిరిలో చిత్తుమైన ఇండియా పరిష్కరించవలసిన అభిప్రాయంతో కనుక శ్రీ స్వర్ణసింగ్ మాస్కోనుంచి వచ్చినట్లయితే ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో చర్చలకు ఇండియా అంగీకరించే అవకాశం వుంది ప్రత్యేక ప్రతినిధి చర్చల కోసం ఇస్లామాబాద్ వెడతారు. ఈ సందర్భంలో భారత విదేశాంగ విధానం నిష్ఠయక పరిపక్వతనే శ్రీ ధార్ పేరు వినవస్తున్నది.

ఉపాధ్యాయులకు అదనపు కనీవుభత్యం

విడుదల చేయవలసిందిగా కార్మిక ప్రభుత్వం ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ప్రభుత్వ ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, తదితర సిబ్బందికి అదనపు కరవుభత్యం విడుదల చేయవలసిందిగా అడిగిస్తూ, నేడు విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కార్మిక మంత్రి సభ్యులు శ్రీ పి. జంగారావు నేతృత్వ ప్రకటన చేశారు.

ఈనెల నెలాఖరులో జీతాలు సిబ్బందికి చెల్లించకూడదని ఆదేశిస్తూ ఒకటి రెండు రోజులలో ఉత్తర్వులు జారీ చేయాలనుకున్నట్టు విద్యా శాఖ తెలియజేసినట్టు శ్రీ జంగారావు తెలియజేశారు.

ఈ అంశంపై కార్మిక మంత్రి సభ్యులు, ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ పి. జంగారావు, కె. కోదండేశ్వరరావు, దాసరి ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. జి. కృష్ణప్ప విన్న విజ్ఞప్తులను మంత్రి శ్రీ భాగం శ్రీనివాస్ మూర్తి సభ్యులకు అధికారులను తీసుకొని విస్తృత చేయడం జరిగింది.

రాష్ట్రంలో బంజరు భూముల పంపిణీకి సలహాసంఘం

అనధికార తీర్మానంపై అసెంబ్లీలో అసంతృప్తిగా చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— బంజరు భూములను పత్రముగా పంపిణీ చేసేందుకు జిల్లా రాష్ట్ర స్థాయిలో శాసనసభ్యులతో ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ కమ్యూనిస్టు గ్రూప్ నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అసెంబ్లీలో ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు అసంతృప్తిగా చర్చ జరిగిన తరువాత, చర్చను మరొక రోజుకు వాయిదా వేశారు.

అనధికార తీర్మానాన్ని ప్రతిపక్ష సభ్యులు మాత్రమేగాక పలువురు కాంగ్రెసు సభ్యులు కూడా బలపరిచారు.

శాసనసభలో సు. మీ. పలు జిల్లాలలో భూములపంపిణీకి వాయిదాలు చేసే వాగ్దానాలు అమలుజరిపేందుకు అనువుగా ఈ తీర్మానాన్ని బలపరచవలసిందిగా ప్రభుత్వానికి శ్రీ శ్రీకృష్ణ విజ్ఞప్తిచేశారు.

ఈ తీర్మానంపై శ్రీయుతులు రజబాలీ, టి. రిత్వనభావతి, వీరప్ప, దామోదరరావు, వెంకటనుబ్బయ్య, డి. వెంకటేశం, ఎ. వెంకటయ్య, జి. సోమశేఖర్ శ్రీమతి ఎం. కమలమ్మ ప్రసంగించారు.

సంపూర్ణ తెలంగాణా ప్రజాసమితి సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి ప్రసంగిస్తూ దగా సభను రేపు సాయంత్రం నాల్గు గంటల వరకు వాయిదా వేసినట్టు స్పీకర్ శ్రీ విడతల రంగారెడ్డి ప్రకటించారు.

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్, మార్చి 31— అసెంబ్లీలో నేడు వినవచ్చిన కొన్ని చలోక్తులివి:

శ్రీ చల్లా సుబ్బారాయుడు (శ్రీమతి ఈశ్వరీబాయి ఉద్ధరించి) మె మింతవరకు కోటి రూపాయలు నష్టం భరించాం అమ్మా.

స్పీకర్: శ్రీ సుబ్బారాయుడు, మీరు అమ్మా అనకండి. నేను అయ్యను ఇక్కడి వున్నాను. (నవ్వు).

* * * *

హైదరాబాద్, మార్చి 31— శ్రీ పి. వి. కె. రావు: మంత్రిగారికి చెప్పగలను కాని, తెలియకేటలు ఇచ్చే సాధనాలు నా దగ్గర లేవు.

"ఫెరర్‌ను బహిష్కరించాలి"

శాసనమండలిలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30— హిజ్రా కైగ్రిపవ మత కోరకుడు విన్సెంట్ ఫెరర్ ప్రస్తావన తీసి నేడు శాసనమండలిలో వచ్చింది ఆయనను రాష్ట్రంనుంచి బహిష్కరించవలసిందిగా సభ్యులు అందోళనపడ్డారు.

ఫెరర్‌ను రాష్ట్రంలో వుండనీయకూడదని కాని, బహిష్కరించడానికి కాని ప్రభుత్వానికి అధికారం లేదని, ఆయన చేసే పనులను ఇటీ నిర్లక్ష్యంచేయడం జరుగుతుందని, దీనిపై ప్రభుత్వం చేసే పనులను ప్రతిపక్షం అమలుపరిచి తప్పదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

"కాపా సంస్థలుగల ఉపకంగా పత్రులు ప్రజలకు చెందుతున్నాయి కనుక వాటిని విరిపివేసే అధికారం లేదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

విన్సెంట్ ఫెరర్ పై ప్రభుత్వం విధుల వేసి వుంచినవి. వీరిపై పన్నులను దుర్వినియోగంచేసి నేరంపై అయుధ్ధ కేసులు మోపినట్టు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

విన్సెంట్ ఫెరర్ ఇంకా ఎవిమిది మందిపై ఛార్జీలు పెడినట్లు తెలియజేశారు.

తొలుత సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ వీరాన్ సభ్యుల నిబంధనలు ఫెరర్ అవి నీతి జరిగించడానికి వర్తించడం గైకొంటు న్నట్లు తెలియజేశారు.

శ్రీ వి. సి. రావుమాదారి: "కొన్ని కొంత రూపాయల విలువచేసే సరకు ఒక వ్యక్తి ద్వారా సంపాదే జరుగుతుంది సహాదరావు,

దామోదర్ రావు: ఫెరర్‌ను సంపించి వేయాలని ఇక్కడి సభ్యులు అంటున్నారు. కాని అక్కడి ప్రజలు ఏ మనుకుంటున్నారో ఎవరైనా ఆలోచించారా?

రోడ్డు రవాణా సంస్థ ఒంగోలు డివిజన్

మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డిచే నేడే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఒంగోలు డివిజన్‌ను రవాణా శాఖ మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి రేపు ఉదయం 9.00 గంటలకు ఒంగోలులో ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ ఉత్సవానికి రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు మహమ్మద్ కమాలుద్దీన్ అహమ్మద్ అధ్యక్షత వహిస్తారు.

శ్రీ సి. వి. రామారావు

హైదరాబాద్, మార్చి 31— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది కమిషనర్ శ్రీ సి. వి. రామారావును సహకార సంఘాల రిజిస్ట్రార్‌గా నియమిస్తారు.

రాష్ట్రంలో ఎరువుల పంపకానికి ఒప్పందం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—

రాష్ట్ర కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, మద్రాసు ఫెర్టిలైజర్స్ కంపెనీ నిన్న ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ ఉత్పత్తి చేసే ఎరువులను రాష్ట్రంలో ఫెడరేషన్ అమ్ముతుంది.

ఈ ఒప్పందంపై మార్కెటింగ్ ఫెడరేషన్ జనరల్ మేనేజరు శ్రీ ముస్తాఫా హుస్సేన్, ఆ కంపెనీ తరపున మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఆర్. సి. సేనబోధ సంతకాలు చేశారు. ఆ ఎరువులను ఫెడరేషన్ రాష్ట్రంలో వి 21 జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలద్వారా, సుమారు 2100 తాలూకా, గ్రామస్థాయి సొసైటీల ద్వారా అమ్ముతుంది. ఫెడరేషన్ ప్రస్తుత సంవత్సరంలోని ఎరువుల వ్యాపారం ప్రారంభించినప్పటికీ, జిల్లా, ఇతర సొసైటీలు ఎరువుల వ్యాపారాన్ని లోగడనుంచి చేస్తున్నాయి.

అంతకుముందు మద్రాసు ఎరువుల కంపెనీ, విత్తనాల కార్యక్రమంలో ఎనిమిది జిల్లాలలోని మార్కెటింగ్, ఇతర సొసైటీలు వాణ్ణాంటున్నాయి.

వ్యవసాయదారులకు ఎరువులు మొదలైనవి సంబంధించిందల్లా సమర్థవంతమైన కృషి చేయడానికి ఫెడరేషన్ ఒక సంస్థను అభివృద్ధి చేస్తున్నది. ఆ ప్రయోజనంతో దాని ఇస్తుంది ఈ ఒప్పందం.

ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ, ఫెడరేషన్, రాష్ట్రంలో ఎరువుల అమ్మకానికి ఒక పథకం ప్రకారం సహకరిస్తాయి. అందువల్ల, వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి, వ్యవసాయదారులకు రెగ్యులర్‌గా ఎరువులు, ఇతర సర్వీసులు సమకూరే హామీ ఏర్పడుతుంది

65 కోట్ల రూపాయలతో మద్రాసు సమీపంలోని మనలివద్ద నిర్మించిన ఎరువుల ఫ్యాక్టరీ ఇటీవల ఉత్పత్తి ప్రారంభించింది. ఆ కంపెనీకి కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ తీసుకు పెద్దలు కంపెనీ ఆ ఇంధన సంస్థ అమ్మోనియా ఎగుమతులకు ఇందులో కేంద్ర ప్రభుత్వానికి 51 శాతం వాటాలు, ఆ కంపెనీకి 49 శాతం వాటాలు వున్నాయి.

ఈ ఫ్యాక్టరీలో 17.17-17, 14-28-14 మిశ్రమ రకాల ఎరువులు, యూరియా ఉత్పత్తి అవుతున్నాయి.

దక్షిణ ఇండియాలో పెంచే పంటలకు ఈ ఎరువులు తగినవి. ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి 3.75 000 టన్నుల మిశ్రమ ఎరువులు, 225000 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతాయి.

ఒప్పందం ప్రకారం ఈ ఎరువులను సహకార సంఘం ఇక్కడి పత్రికాగోష్ఠిలో మార్కెటింగ్ అధికారి శ్రీ టి. జి. రాజు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆ కంపెనీ ప్రాంతీయ కార్యాలయాధికారులు శ్రీ రకరకరావు, శ్రీ కృష్ణ పాల్గొన్నారు.

మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ పి. జగపతిరావు ఒప్పందాన్ని ప్రకటించారు.

పంచాయతీ పన్నుల వసూళ్ళకు కృషి

సిబ్బందికి మంత్రి శ్రీ హయగ్రీవాచారి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—గ్రామాలకు మండలిటి పరిధిలో ఎక్కువ నిర్వహణకు తదితర సౌకర్యాలు కల్పించి గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకొనడానికి పంచాయతీ పన్నుల వసూలును పెంచుతూనే సంబంధ ప్రతినిధులు ఉద్యమ ప్రారంభించాలని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి నేడు ఉద్బోధించారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ భోజరెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. వెంకటనారాయణ, గార్లతో కలసి నేడు బోగారం, కీసరగుట్ట గ్రామాలకు వెళ్ళి, అక్కడి దుర్భలవర్గాల సమస్యలను చేపట్టిన పథకాలను తనిఖీ చేశారు.

పెద్దమంది కార్మికులకు ఉద్యోగావకాశాలు కల్పించేవిధంగా కీసరగుట్టలో కొత్త గ్రామం పరిశ్రమలను ప్రారంభించాలని శ్రీ హయగ్రీవాచారి సూచించారు. గ్రామీణ ప్రజల సౌకర్యార్థం జిల్లా పరిషత్తు అధ్యక్షులు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారికి మేడ్చల్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వీరారెడ్డి స్వాగతం చెప్పారు.

ఎదుపు 40 రోజులలో 18 పౌన్లు తగ్గినది!
వైద్య ప్రపంచంలో మహావిప్లవం!!

డాక్టర్ గ్రంథి రఘురామగుప్తగారికి—

అయ్యా! నమస్కారములు!
నా రేహామియొక్క బరువు తగ్గించుకొనుటకై ఎన్నో పద్ధతులు పాటించి, చేసారిని. మీ పద్ధతిలో 40 రోజులు సేవించినంతనే 18 పౌనులు బరువుతగ్గినది. మామూలుకంటె 160 కి 25 వంతులు ఎక్కువగా ఆహారమును తీసుకుంటూ కూడా బరువు తగ్గడం చాలా ఆశ్చర్యకరము. ఇంతలు కొద్ద పదార్థములు సేవించినప్పుడు నీరసము మీ పద్ధతిలో సేవించినప్పుడు లేక పోగా, ఉత్సాహము ఎక్కువైనది. ఆయాసము తొలగినది, కొత్త మాయమైనది, ఆకలి ఎక్కువైనది. నాకిగా నిత్యనవగుచున్నది. ఇలాంటి పద్ధతిని ప్రపంచంలో మరెక్కడ చేయడమే నా భావన. కృతజ్ఞతతో.

ఎస్. రామప్రసాద్ ఎం.ఏ.,
లెక్చరర్, ఎస్. వి. కె. పి. కాలేజి మార్కాపురం.

వివరములకు ఈ క్రింది అడ్రసునకు 25 పై. స్టాంపులు పంపండి
వైద్య మార్తాండ: రా॥ గ్రంథి రఘురామగుప్త,
మార్కాపురం (P.O). ఒంగోలుతాలూ. ఫోన్: 17. పోస్టు బాక్స్ నెం. 26.

SUVARNA

(1 వ పేజీ తరువాయి)

ఆకరలను పరకు పిలిపించి, తగు సదుపాయాలు ఇవ్వవలసిందిగా అడేశించాలని అన్నారు.

దివిసీమ, లేపు పూర్తి చర్చను జరపాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నాగిరెడ్డి కోరారు.

ఉత్తర్వుల మేరక ప్రభుత్వ ఉద్యోగాలు ఎమిటో తెలుసుకోగలుగుతున్నాను. అని స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ వి. రత్నసభాపతి అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు రాకముందు, రాకముందు పెట్టిన, తన వంటి వారికి ఏమిటి అని ఇంత పిందెంటెట సభ్యులు శ్రీ సి. వెంకటేశం ప్రసంగించారు.

శాసనసభ్యులు, ఎమిటి లేక జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికైన సభ్యులు, ఒక పనికి రాదేమో చెయాలని మాత్రం చదువు కోకేస్తున్నది కాని పనిచేసే జిల్లా పరిషత్తు అధ్యక్షులు, శాసనసభ్యులు ఎన్నికైతే రాజీనామా చేయాలి అన్న అంశం ఇందులో లేదని, ఉపసభాధ్యక్షులు శ్రీ సి. వి. సుబ్బారెడ్డి పేర్కొంటూ, ఈ విషయంగా రోజు గంటేలేదుకు పట్టాన్ని మార్చవలసి వుంటుందని అన్నారు.

మరి ఇంతకాలం న్యాయాలు ఎమి చేస్తున్నారు నిద్రపోస్తున్నారా? అని స్వతంత్ర శ్రీ పి. రంగారెడ్డి వ్యాఖ్యానించారు.

ఈ విషయాలపై పరిశీలించాలని, ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనలను, స్పీకర్ శ్రీ విడతల రంగారెడ్డి అంగీకరిస్తూ, ఈ అంశాన్ని చర్చించాలని ఆదేశించారు.

పరీక్షలలో కాపీలకు పావురాయి వినియోగం

బులాందసార్, మార్చి 30— బిజనూర్‌లో ఒక హైస్కూలు విద్యార్థి పరీక్షలు వ్రాస్తూ పరీక్షాహాలు నుంచి ప్రశ్న పత్రాన్ని ఎదిపించడానికి, తిరిగి సమాధానాలు తీసుకోవడానికి పావురాయిని ఉపయోగించాడు.

ఆ విద్యార్థి పావురాయిని దాచుకొని పరీక్ష హాలులోకి వచ్చాడు. ప్రశ్నపత్రాన్ని పావురాయి కాలు దగ్గర దాచి కట్టి ఎగిరవేశాడు. సమాధానాలకోసం ఎక్కువసేపు ఎదురుచూడవలసిన పని లేకుండా పావురాయి తిరిగి వచ్చింది.

అసెంబ్లీకి ఎన్నికైన యాదవ సభ్యులకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ఇటీవల శాసన సభకు ఎన్నికైన యాదవ సభ్యులను, ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ, మొన్న మంగళవారం సన్మానించడం జరిగింది.

సన్మాన సభకు శ్రీ జె. దాలయ్య యాదవ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా శ్రీయుతులు కె. సత్యనారాయణరావు పి. వెంకటరామయ్య, ఎస్. సరసప్ప, ఎల్. నారాయణ, కె. నారాయణ, డి. వీరయ్యలను సన్మానించడం జరిగింది.

శాసన సభ్యులు శ్రీమతి కమలమ్మ, శ్రీ కె. బి. నరసప్ప సరసలో లేనందున సన్మాన సభకు హాజరు కాలేదు.

అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఎం. ఎల్. ఎ. లకు సన్మానం

హైదరాబాద్, మార్చి 31— ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సభ్యులకు, స్పీకరు, డిప్యూటీ స్పీకరు, అల్పసంఖ్యాకవర్గాలకు చెందిన శాసనసభ్యులకు పట్టేసేలా అవకాశం ఇక్కడ సన్మానం తెలుపడానికి అల్పసంఖ్యాక, బలహీనవర్గాల సంక్షేమ సంఘం నిశ్చయించింది.

ఇందుకుగాను శ్రీ గోకా రామస్వామి అధ్యక్షతన ఒక సన్మానసంఘం ఏర్పాటయింది.

ఎగ్జిబిషన్ మైదానంలో అవకాశం లేదు సాయంత్రం 6.30 గంటలకు సన్మానం జరుగుతుంది.

సౌంతాకారం భుజగశయనం స్థానానికి
కన్నులపండువైన రూపకల్పన-
వైకుంఠద్వారాలు మూసుండి
సంపూర్ణరామాయణము

దిఆంధ్రబ్యాంకి లిమిటెడ్

"లేకపోతే అపార్థంచేసుకొంటారు"

తన ఉద్యోగులపై బ్యాంకి మేనేజిమెంట్ అకస్మికంగా వీలావహరితిలో ప్రవర్తించిన కారణంగా మార్చి 30 వ తేదీ నుంచి మా వర్కుమెన్ నిర్ణయించి ఎనలు అపిపేసినట్లు కొన్ని పత్రికలలో వార్త వచ్చింది. అయితే, ఈ వార్తలు సత్యాలు మాత్రం విరుద్ధంగా వున్నాయి. మేనేజిమెంటు సంస్థ రక్షణకు తగువర్తనలు మాత్రమే గైకొన్నది. బ్యాంకి ఉద్యోగులు ఉభయతోలేకమైన పెక్కు సమస్యలు హింసాయుత పద్ధతులకు దిగిన తదనంతర బ్యాంకి అస్తులను రక్షించడానికి, పనిచేయులైన ఉద్యోగులు, ఆఫీసర్ల ప్రాణాలను కాపాడడానికి మాత్రమే బ్యాంకివారిపై పెక్కు పద్ధతులు గైకొన్నది.

